


www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 3 నవంబర్ 2023


## లోపల పేజీల్లో...



వీకెండ్ (ఓటీటీ) ... 5వ పేజీలో



పాత హీరోయిన్లు.. 6వ పేజీలో

# యాసతో సక్సెస్







ఇప్పటికీ ఇంతే అందం
... 7వ పేజీలో







మరపురాని మెరుపు
... 8వ పేజీలో

# యాసతో సక్సెస్

***సినిమాల్లో కలిసి వస్తున్న యాస***

***వరుసగా ఆకట్టుకుంటున్న తెలంగాణ యాస***

***చిత్తూరు యాషతో పుష్ప***

***ఆర్ఆర్ఆర్, భగవంత్ కేసరిలో తెలంగాణ***

***కామెడీ సీన్లలో రాయలసీమ***

బ్రో ఐ డోంట్ కేర్ అంటూ కేసరి మార్క్ డైలాగ్ ఇటీవల భగవంత్కేసరిలో ఉగ్రూతలూగించారు. ఈ సినిమా ఆసాంతం తెలంగాణ యాసలోనే మాట్లాడాడు. ఇటీవల వరుసగా రెండు సినిమాల్లో విజయ్ దేవరకొండ తెలంగాణ యాసతో ఇరగదీసాడు. అరవింద సమేత లో ఎన్టీఆర్ ని రాయలసీమ భాష మాట్లాడే ఫ్యాక్షన్ లీడర్ గా ప్రేక్షకులు దగ్గరకు తీసుకున్నారు. ఎన్టీఆర్ రాయలసీమ భాషను పర్ఫెక్ట్ గా మాట్లాడాడు. అల్లు అర్జున్ చిత్తూరు భాషను పుష్ప1లోనే ఇరగదీశాడు. ఈ సినిమాలో చిత్తూరు భాష కోసం అల్లు అర్జున్ ట్యూషన్ కూడా పెట్టించుకున్నాడు. హీరోయిన్ ర్ష్మిక కూడా చిత్తూరు యాసలోనే మాట్లాడింది. అటు రాయలసీమ యాషలో కూడా పలు సినిమాల్లో కామెడీని పండించారు. అట్లుంటది మనతోని... అని ఈ మధ్య థియేటర్ లో హల్ చల్ డీజే టిల్లు హల్చల్ చేశారు. నాతో కిరికిరి అంటే పోషమ్మ గుడి ముంగట పొట్టేలిని గట్టేశినట్టే అని పంచ్ డైలాగులు పేల్చాడు మరో ఓ స్టార్ హీరో. తెలంగాణ, రాయలసీమ, చిత్తూరు యాషల్ల మాత్రమే ఇప్పుడు ట్రెండింగ్ డైలాగ్స్ పేలుతున్నాయి.

## వెండితెరపై తెలంగాణం

తెలుగు సినిమాల్లో తెలంగాణతనం చాలా తక్కువ. తెలుగుదనం పేరుతో కనబడేదంతా ఆ రెండు కోస్తా జిల్లాల వేష భాషలే. తెలంగాణ రాష్ట్రంగా తన ఉనికిని చాటుకునే ప్రయత్నాల్లో భాగంగా సంస్కృతీ సంప్రదాయాలను ఇప్పుడిప్పుడే ప్రత్యేకతలుగా ఎలుగెత్తి చాటుతున్నారు. ఈ యాషను ప్రేక్షకులు ఆదరిస్తుండటంతో.. తెలంగాణ తనంతో వెండితెర వెలిగిపోతోంది. ఈ గడ్డపై పుట్టిన టాలెంటెడ్ హీరోలు కూడా తమదైన శైలితో రెండు రాష్ట్రాల తెలుగు ఆడియెన్స్నిఆకట్టుకుంటున్నారు. కళకు ప్రాంతం లేదని, కొత్తగా సినిమాలు తీస్తే ప్రాంతీయ బేధం లేకుండా ఆదరిస్తామని తెలుగు ప్రేక్షకులూ నిరూపించారు. దీనికి ఫిదా, మల్లేశం, పెళ్ళి చూపులు, అర్జున్ రెడ్డి, జాతి రత్నాలు వంటి సినిమాలు చక్కటి ఉదాహరణ. తెలంగాణ ప్రాంత యాస, భాషలతో పూర్తిగా ఓ కొత్త కోణంలో తెరకెక్కించిన సినిమాలివి. మొన్నటి వరకూ తెలుగు వెండితెరపై ఊహకు కూడా అందని తెలంగాణ హీరోలు.. ఇక్కడి యాస, కల్చర్ చూపించే సినిమాల్లో నటించి హిట్లు కొడుతున్నారు.

నిజానికి, కొంతకాలంగా సినిమాల్లో మాండలికాల ప్రభావం మరికాస్త జోరందుకుంది. ఉత్తరాంధ్ర, తెరపై కొత్తగా పాత్రల్ని ఆవిష్కరించారు. నెల్లూరు, కడప, గోదావరి, తెలంగాణ యాసలు సినిమాల్లో అలా పొడచూపినవే. పైకి చూస్తే భాష ఒక్కటే అనిపిస్తుంది కానీ తెలంగాణ మాండలికం వేరు. అయితే తెలంగాణ యాస ఈ స్థాయికి రావడానికి చాలా కష్టపడింది. తమ భాషను కమెడియన్కో, విలన్కో పరిమితం చేస్తున్నారని, ఆ సొబగును అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాల్సింది పోయి అవమానిస్తున్నారనే ఆరోపణలు




ఎప్పటినుంచో ఉన్నాయి. ఇలా మూస ధోరణిలో సాగుతున్న తెలుగు సినీ పరిశ్రమలో తెలంగాణ సినిమా వాటా అంటే కేవలం ఇక్కడి యాస, భాషను కించపరచడమే వుండేది. కేవలం కమెడియన్లకు, విలన్లకు మాత్రమే తెలంగాణ యాసలో డైలాగులు, పాత్రలు డిజైన్ చేసేవారు. 'శివ' చిత్రంలో హోటల్ వెయిటర్ పాత్రలో ఉత్తేజ్, తెలంగాణ యాస మాట్లాడాడు. కోట శ్రీనివాసరావు చాలా పాత్రల్లో తెలంగాణ యాస అద్భుతంగా పలికించాడు. కానీ అవి విలన్ పాత్రలు. తనికెళ్ల భరణి కూడా తెలంగాణ యాసలో అద్భుతంగా మాట్లాడి కామెడీ పండించగలడు. తెలంగాణ ప్రాంతం నుంచి శ్రీహరి తెలంగాణ యాసలో పదునైన మాటలు పలికాడు. అది కూడా హైదరాబాదీ రౌడీ పాత్రల్లోనే. ఇలా తొలి దశలో తెలంగాణ భాష నెగెటివ్ పాత్రలకే పరిమితమైంది.

కానీ, చాలా కాలం తర్వాత మార్పు మొదలైంది. తెలంగాణ వేషభాషలను ఇతర ప్రజలు అర్థం చేసుకోవడం. ప్రేమించడం మొదలు పెట్టారు. అది సినిమాల్లో ఇప్పుడు ట్రెండ్గా మారింది. దాంతో నైజామ్ ప్రధాన మార్కెట్గా ఉన్న సినిమా పరిశ్రమ కూడా ఈ విషయంపై దృష్టి సారించింది. ఏకంగా హీరోలతోనే తెలంగాణ యాసను మాట్లాడించడం మొదలు పెట్టింది. 'దెయ్యం' సినిమాలో హీరోగా చేసిన జేడీ చక్రవర్తి, తెలంగాణ యాసలో మాట్లాడాడు. 'రాజన్న'లో అక్కినేని నాగార్జున, 'దూకుడు'లో మహేశ్ బాబు, 'రుద్రమదేవి'లో అల్లు అర్జున్, 'జైబోలో తెలంగాణ'లో జగపతిబాబు, 'వకీల్ సాబ్'లో పవన్ కల్యాణ్... ఇలా టాప్ హీరోలు తెలంగాణ యాస పలికారు. దాంతో అప్పటిదాకా హీరోల లుక్ మీద దృాఎష్టిపెట్టిన డైరెక్టర్స్... ప్రధాన పాత్రలు మాట్లాడాల్సిన యాసమీద కూడా దృాఎష్టి పెట్టారు. తమకు పట్టున్న మాండలికాలను పెట్టి, తమ ఇంట్లో వాడే భాషను, తన స్నేహితులతో మాట్లాడుకునే భాషనే డైలాగ్స్ రాశారు. వరంగలకు చెందిన నిర్మాత రాజ్ కందుకూరి 'పెళ్లి చూపులు' సినిమాతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. అప్పటిదాకా చిన్నచూపు చూసిన తెలంగాణ యాసకు గౌరవం కల్పించి నేషనల్ అవార్డ్' కూడా దక్కించుకుంది ఆ సినిమా. తెలంగాణ యాసలో ఉండే గొప్పదనాన్ని సినిమాలో చూపిన తీరుకు, ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమ అన్న ప్రాంతీయ బేధం లేకుండా తెలుగు ప్రేక్షకులు అంతా బ్రహ్మరథం పట్టారు. చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయం సాధించిన 'పెళ్లిచూపులు' మూవీ 2016గాను జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. దాంతో పాటు ఈ మూవీని డైరెక్ట్ చేసిన తరుణ్ భాస్కర్ బెస్ట్ డైలాగ్ రైటర్గా నేషనల్ అవార్డు అందుకున్నారు. అందులో ఉన్న మాటలన్నీ అచ్చ తెలంగాణ మాటలే. ఇకపోతే దాని తర్వాత శేఖర్ కమ్ముల డైరెక్షన్లో తెరకెక్కిన ఫిదాసినిమా. తెలంగాణ యాసకున్న ఆ లెగసీని మరింత ముందుకు తీసుకెళ్లిందని చెప్పకతప్పదు. ఫిదాలో తెలంగాణ యాసను ఆంధ్రా వాళ్లే ఎక్కువ ఎంజాయ్ చేసారనటానికి అక్కడ ఫిదా సాధించిన కలెక్షన్సే సాక్ష్యం. నిజానికి శేఖర్ కమ్ముల అన్ని సినిమాల్లోనూ 'డాలర్ డ్రీమ్స్' నుంచి 'హ్యాపీ డేస్', 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', మొన్న వచ్చిన లవ్ స్టోరీ వరకు అన్ని సినిమా ల్లోనూ తెలంగాణ యాస, కల్చర్ కనిపిం చింది. ముఖ్యంగా 'ఫిదా' మాత్రం సాయిపల్లవి నిజామా బాద్ పోరిగా తెలంగాణ యాసలో మాట్లాడి, ప్రేక్షకుల్ని అలరించింది. ప్రేక్షకులకు నచ్చేలా కథ, కథనం ఉంటే ఏ యాసలో సినిమా చేసినా ఆడియెన్స్ వాళ్ల మనసుకు హత్తుకుంటారు అనే ధీమాను ఆ సినిమాలు బలపరిచాయి. 'అర్జున్ రెడ్డి' సినిమా అయితే తెలంగాణ భాషకి కమర్షియల్ హీరోయిజం అప్లై చేసింది. ఇదే కోవలో డీజే టిల్లు' సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ తెలంగాణ భాషలో సినిమా ఆద్యంతం తన మాటలతో అలరించి హిట్ కొట్టాడు. తమ చిత్రంలో ఉన్న స్పెషాలిటీని చెప్పాల్సిన టైంలో డైరెక్టర్స్ భాష గురించి స్పెషల్గా చెప్తున్నారంటే మస్తుంది తెలంగాణ సినిమా అనాల్సిందే. మల్లేశం సినిమా తెలంగాణ నేత కార్మికుడైన



తెలుగు సినిమాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, ఈ ప్రాంత యాసలో చిత్రీకరిస్తున్న సినిమాలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్కు మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక రంగంలో పునరుజ్జీవనానికి కారణమైన కేసీఆర్కు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఒకప్పుడు తెలంగాణ యాసను హేళన చేసిన చోటే.. ఇప్పుడు కీర్తి దక్కుతుందని కేటీఆర్ తెలిపారు.



చింతకింది మల్లేశం బయోపిక్. ఈ సినిమా హీరో ప్రియదర్శి,

## యాస ఏదైనా

త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా 'అరవింద సమేత వీర రాఘవ' సినిమాను సైతం తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు ఆదరించారు. రాయలసీమ నేపథ్యంలో ఈ కథనుయ కొనసాగించారు. ఈ సినిమాకు రాయలసీమ యాస ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అయితే, ఇటీవల కాలంలో సినిమా థియేటర్ కు ప్రేక్షకులను రప్పించాలంటే దర్శకులకు అంత ఈజీగా లేదు. సినిమాలో కొత్తదనం లేకపోతే జనాలకు ఆసక్తి కలగడం లేదు. అందుకే ఇటీవల కాలంలో తెలుగు దర్శకులు ఎక్కువగా ప్రాంతీయ భాష పైన సినిమాలు తీయడానికే మొదటి ప్రాధాన్య తీస్తున్నారు ఒకరి భాష మరొకరికి కొత్తదనంగా ఉంటుంది. ఈ ప్రయోగంతో థియేటర్లకు జనాలు క్యూ కడుతున్నారు.

3వ పేజీలో తరువాయి

రెండవ పేజీ తరువాయి

## జనాలు క్యూ కడుతున్నారు.

హీరోలు ఎక్కడివారైనా.. ఎవరైనా సినిమా సక్సెస్ అవుతున్నది. పవన్ కళ్యాణ్ చాలా రోజుల గ్యాప్ తీసుకొని నటించడం వకీల్ సాబ్ సినిమాలో ప్రాంతీయ భాష ఆయన తెలంగాణ స్లాంగ్ బాగా వర్కౌట్ అయింది. ఆయన తెలంగాణ భాషలో చెప్పిన డైలాగులకు జనాలు బ్రహ్మరథం పెట్టారు. కమెడియన్స్ హీరోగా మారి తీసిన చిత్రం జాతి రత్నాలు. ఇందులో నవీన్ పోలిశెట్టి మెయిన్ లీడ్ లో నటించగా ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హీరోకి సపోర్టింగ్ పాత్రలో నటించారు. ఈ పాత్రలు తెలంగాణ యాస మాట్లాడడంతో సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మధ్యకాలంలో వచ్చిన అతి చిన్న సినిమా బలగం.





పూర్తిస్థాయిలో తెలంగాణ నేపథ్యంలో, తెలంగాణ సంస్కృతి ఆధారంగా తెరకెక్కింది. ఈ చిత్రం జనాలకు చాలా కొత్తగా అనిపించడంతో మంచి విజయాన్ని దక్కించుకుంది. నాగచైతన్య సాయి పల్లవి జంటగా నటించిన లవ్స్టోరీ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ప్రధాన కారణం



తెలంగాణ యాస అని చెప్పక తప్పదు. ఈ సినిమాలో నాగచైతన్య తెలంగాణ యాస మాట్లాడటం ఆకట్టుకున్నది. సిద్దు జొన్నల కట్ట హీరోగా నటించిన డీజే టిల్లు చిత్రం సైతం మంచి తెలంగాణ యాసలో ఉండటంతో పాటు కామెడీ కూడా బాగా వర్కౌట్ కావడంతో ఘనవిజయాన్ని అందుకుంది.

ప్రపంచ స్థాయి దర్శకుడు రాజమౌళి సైతం తెలంగాణ యాసనే నమ్ముకోవడం విశేషం. ఆయన ఇటీవల తీసిన ట్రిపుల్ ఆర్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్





తెలంగాణ యాసలోనే మాట్లాడాడు. రాంచరణ్ కొంత తెలుగు రాష్ట్రాల భాషను వాడినా.. ఎన్టీఆర్ మాత్రం తెలంగాణ యాషలోనే మాట్లాడారు. ఇందులోని పాట ఏకంగా అస్కార్ అవార్డు దక్కించుకున్నది.

ఇక, చిరంజీవి రీసెంట్‌గా నటించిన వాల్తేరు వీరయ్య సైతం కొంతమేర విజ యాన్ని అందుకుంది. అందులో చిరంజీవి తెలంగాణ యాసలో మాట్లాడుతూ కామెడీతో చిత్రాన్ని తీశారు.

## నీయవ్వ తగ్గేదెలే

చిత్తూరు స్లాం గ్‌లో వచ్చిన పుష్పలో అల్లు అర్జున్ వేసిన ప్రతి డైలాగ్ ఆకట్టుకున్నది. ప్రధానంగా నీయవ్వ తగ్గేదెలా అంటూ పంచ్ డైలాగ్‌ను రక్తి కట్టించారు. దీనికి రష్మిక కూడా.. వులుపెక్కుతున్నావట అంటూ అదే స్లాంగ్‌తో అదరగొట్టింది. ప్రతి హీరో అన్ని యాసలతో ప్రయోగాలు చేసేందుకు ప్రయత్ని స్తేనే కెరీర్ పరంగా దూసుకెళ్లేందుకు ఛాన్సుంటుంది. అలాంటి ప్రయోగాలతో మెప్పిస్తున్న నేటితరం హీరోలు కమెడియన్లు ఇతర నటీనటులకు మంచి భవిష్యత్ ఉంటుందనడంలో సందేహం లేదు.

## మనసైన శైలి..

అర్జున్‌రెడ్డి సినిమాతో అకస్మాత్తుగా సూపర్‌స్టార్ అయ్యాడు విజయ్ దేవరకొండ. ఆ సినిమాకు ముందు పెళ్లిచూపులు చిత్రం కూడా మంచి విజయం సాధించింది. ఈ రెండు చిత్రాల్లోనూ విజయ్ తెలంగాణ మాండలికంలో మాట్లాడుతూ పక్కా లోకల్ అనిపించుకున్నాడు. తర్వాత వచ్చిన సినిమాల్లోనూ తెలంగాణ యాసను కొనసాగిస్తున్నాడు. సినిమాల్లోనే కాదు బయట ఈవెంట్లలోనూ లోకల్ యాసలో మాట్లాడుతూ అభిమానులకు మరింత దగ్గరయ్యాడు.

విజయ్ దారిలోనే కొనసాగుతున్నాడు హీరో విశ్వక్సేన్. తను నటించిన సినిమాల్లో మాత్రమే కాదు, పబ్లిక్ మీట్స్‌లో కూడా తెలంగాణ యాసతో ఇరగదీస్తున్నాడు. ఈ ఇద్దరి సరసన హీరో సిద్ధు జొన్నలగడ్డ వచ్చి చేరాడు. డీజే టిల్లులో హైదరాబాదీ యాసతో ఆకట్టుకున్న సిద్ధు ఎక్కడికి వెళ్లినా అదే జోరులో మాట్లాడుతుంటాడు. పెళ్లిచూపులు సిని మాతో హాస్యనటుడిగా తన సత్తా చాటిన నటుడు ప్రియదర్శి. ఏ పాత్ర పోషిం చినా తెలంగాణ యాస మిస్ అవ్వకుండా జాగ్రత్తపడుతున్నాడు. ఆసు యంత్రం కని పెట్టిన చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా తెరకెక్కిన మల్లేశం సినిమాలో ప్రియదర్శి తెలంగాణ మాండలికాన్ని అద్భుతంగా పండించాడు. తర్వాత కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నాడు. తాజాగా బలగం చిత్రంలో మనదైన యాసను మనసుతో పలికి అభిమానుల మనసులు గెలుచుకున్నాడు.

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# కంటెంట్ కోసమే ఈ తిప్పలంతా

ఎవరి ఆట ఎవరు చెడగొడుతున్నారు..? బిగ్ బాస్ సీజన్ 7 లో కంటెంట్ కోసం హౌస్ మెట్స్ తిప్పలు అన్నీ ఇన్ని కావన్నట్టుగా ఉంది. కొందరు తమ ఆట తీరుతో కంటెంట్ ఇస్తుంటే కొందరు హౌస్ మెట్స్ మాత్రం కావాలని కంటెంట్ కోసమే అన్నట్టుగా అతి చేస్తున్నారు. బిగ్ బాస్ 7 ఉల్టా వుల్టా లో భాగంగా ఎప్పుడు ఏ టాస్క్ ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి. అందుకే హౌస్ మెట్స్ అంతా రెడీగా ఉండాల్సి వస్తుంది. అఫ్కోర్స్ అన్ని సీజన్లలో ఇదే జరిగినా ఈ సీజన్ ఉల్టా వుల్టా కాబట్టి కాస్త స్పెషల్ ఆ ఉంటుంది. చేసిన వూజా రతిక రీ ఎంట్రీ తర్వాత హౌస్ లో మంటలు చెలరేగాయి. ఆల్రెడీ ఎలిమినేట్ అయిన రతిక ఈ ఉల్టా వుల్టా ఆటలో భాగంగా మళ్లీ బిగ్ బాస్ హౌస్ లోకి పంపించాడు. అయితే ఆమె రీ ఎంట్రీ వల్ల కొందరి ఆట డిస్టర్బ్ అవుతుంది. ముఖ్యంగా యావర్ ఆటని ఆమె తినేస్తుంది. రతిక ఎంట్రీ తర్వాత అతను ఆమె చుట్టూ తిరగడమే పనిగా పెట్టుకున్నాడు. యావర్ ని హోస్ట్ నాగార్జున కూడా ఈ విషయంలో హింట్ ఇచ్చారు. యావర్ ఈ వారం అది తెలుసుకుని ఆట ఆడితే



బెటర్ లేదంటే కష్టమే. పిచ్చి పట్టిందని అనుకోవద్దని దేవి నోట్..! ఇక మరోపక్క శోభ శెట్టి, తేజల జోడీ కూడా ఆడియన్స్ కి ఫన్ ఇస్తున్నాం అనుకుంటున్నారు కానీ అది శిక్షగా ఉంది. నిన్న బిగ్ బాస్ హౌస్ లో లేడీస్ అందరికీ జెంట్స్ హెల్ప్ చేయాలి లేడీ ఏ పని చేయకుండా సాయం చేయాలని అంటే తేజతో ఏకంగా శోభా బ్రష్ కూడా అతనితో చేయించుకుంది. శోభా చేస్తున్న అతి వల్ల తేజ ఆట కూడా చెడిపోతుంది. తేజ కూడా శోభాతో ఇచ్చేది కంటెంటే అని తెలిసేలా చేస్తున్నాడు. స్టార్ మా బ్యాచ్ అమర్, ప్రియాంకా కూడా ఒకరికొకరు చాలా క్లోజ్. అయితే అమర్ దీప్ మాత్రం బయట ఉన్న తన సీరియల్ ఇమేజ్ కి తగినట్టు మాత్రమ ఆట ఆడట్లేదని చెప్పొచ్చు. ముఖ్యంగా పల్లవి ప్రశాంత్ మీద తన గురి అతన్ని మరింత వెనక్కి నెట్టేలా చేస్తుంది. రొమాంటిక్ లో హెవీ ఏమోషన్ వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన బోలే పాట బిడ్డగా తనని తాను ప్రమోట్ చేసుకుంటున్నాడు. కానీ స్టార్ మా బ్యాచ్ మీద అతని రివర్స్ ఎటాక్ ఆడియన్స్ ని విసుగెత్తిస్తుంది. ఆటల్లో ఇంకా అతను పూర్తి స్థాయి పోటీ ఇవ్వట్లేదని చెప్పొచ్చు. ఇక మరో వైల్డ్ కార్డ్ ఎంట్రీ అశ్విని కూడా అంతే.. తనతో మంచిగా ఉంటే ఓకే లేదంటే మాత్రం చెలరేగిపోతుంది. ఏది చెప్పినా సరే ఆమె తీసుకోలేకపోతుంది. అది ఆమె ఆటకి మైనస్ అవుతుంది. ఇక ఈ వారం నామినేషన్స్ లో ఎనిమిది మంది హౌస్ మెట్స్ ఉన్నారు. అమర్, తేజ, రతిక, ప్రియాంక, శోభా, బోలే, అర్జున్, యావర్ లు ఈ వారం నామినేషన్స్ లో ఉన్నారు. వారిలో శోభా, బోలే, తేజ రిస్క్ లో ఉంటారని చెప్పొచ్చు.

## తెలుగు 2.0.. వైల్డ్‌కార్డ్‌తో 7 గురు.. మరో గ్రాండ్ ఓపెనింగ్ ఎప్పుడంటే?

ఇప్పటి వరకు జరిగిన బిగ్బాస్ సీజన్లు వేరు.. ప్రస్తుతం జరుగుతున్న బిగ్బాస్ తెలుగు 7 సీజన్ వేరు. ఈ సీజన్ ప్రారంభంలోనే అన్ని సీజన్ల మాదిరిగా ఉండదు. ఈ సీజన్ అంతా ఉల్టావుల్టా అంటూ హోస్ట్ నాగార్జున బిగ్ బాస్ షో ఎలా ఉండబోతుందో అనే విషయంపై సంకేతాలు ఇచ్చాడు.

అందుకు తగినట్టుగానే రెగ్యులర్గా కాకుండా కొంత వెరైటీతో షో సాగిపోతున్నది. అయితే ఈ షోలోకి వైల్డ్ కార్డు ఎంట్రీ ద్వారా 7 గురు కొత్త కంటెస్టెంట్లు షోలోకి రాబోతున్నారనే విషయం ఆసక్తిగా మారింది. వైల్డ్ కార్డు ఎంట్రీతోపాటు కొన్ని ఉల్టా వుల్టా విషయాలకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..

**వైల్డ్ కార్డు ఎంట్రీలతో:** బిగ్‌బాస్ తెలుగు 7 షో మొత్తం 14 మంది కంటెస్టెంట్లతో ప్రారంభమైంది. గత నాలుగు వారాల్లో ముగ్గురు ఎలిమినేట్ అయ్యారు. నాలుగో ఎలిమినేషన్ కోసం అన్ని ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. ఈ క్రమంలో వచ్చే ఆరు వారాల్లో ఇంట్లో ఉన్నది కేవలం పది మంది కంటెస్టెంట్లే ఉన్నారు. అయితే చివరి వారంలో కనీసం ఐదుగురు కంటెస్టెంట్లు ఫినాలే కోసం ఉండాల్సిన పరిస్థితి. దాంతో ఇంటిలోకి మరికొందరిని వైల్డ్ కార్డు ఎంట్రీ ద్వారా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.



**బిగ్‌బాస్ 7 షో 2:** అయితే బిగ్‌బాస్‌లో ఇప్పటి వరకు ఒక గ్రాండ్ ఓపెనింగ్, ఓ గ్రాండ్ ఫినాలే ఉంటూ వచ్చింది. బిగ్బాస్ తెలుగు 7 ఉల్టా వుల్టా కావడంతో అనేక కొత్త అం శాలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ సీజన్లో రెండో గ్రాండ్ ఓపెనింగ్ ఉంటుంది. బిగ్‌బాస్ తెలుగు 7 లో 2.0 గ్రాండ్ ఎంట్రీకి నిర్వాహకులు ప్లాన్ చేశారు. బిగ్బాస్ గ్రాండ్ ఈవెంట్ 2.0 వేడుక అక్టోబర్ 7వ తేదీన గానీ, 8వ తేదీన గానీ ఉండే విధంగా ప్లాన్ చేస్తున్నారు.

**మరో ఏడుగురు ఇంటిలోకి:** బిగ్‌బాస్ తెలుగు 7 ప్రారంభానికి ముందు 21 మంది కంటెస్టెంట్స్‌తో ప్లాన్ చేశారు. అయితే కొందరు అనుకోకుండా మధ్యలో డ్రాప్ అయ్యారు. మొగలిరేకులు ఫేమ్ అంజలి పవన్ సాంకేతిక కారణాల వల్ల దూరమైంది. ఈటీవీ ప్రభాకర్ వ్యక్తిగత కారణాల వల్ల షో నుంచి తప్పుకొన్నారు. దాంతో 14 మందితోనే షోను మొదలు పెట్టారు. ఇక మరో ఏడుగురిని ఇంటిలోకి తీసుకు వచ్చేందుకు ప్లాన్ చేశారు.

**7 కంటెస్టెంట్లు వీరే:** అయితే వైల్డ్ కార్డు ద్వారా ఇంటిలోకి వచ్చే వారిలో 1. అంబటి అర్జున్, 2. వూజా మూర్తి, 3. భోలే షవాలి,4. అంజలి పవన్, 5. నిఖిల్, 6. విజయేంద్ర సింహా ఉన్నారు. ఏడో కంటెస్టెంట్గా దామిని గానీ లేదా మరొకరు కూడా ఉండే అవకాశం ఉంది. ఏడో కంటెస్టెంట్ ఇంకా ఖరారు కాలేదు. ఒకవేళ ఏడో కంటెస్టెంట్‌ను కొత్తగా తీసుకొంటే.. దామిని 8వ కంటెస్టెంట్గా ఇంటిలోకి అడుగుపెట్టే అవకాశం లేకపోలేదు అనే విషయం బలంగా వినిపిస్తున్నది.

**మరో రెండు, మూడు వారాలు పొడిగింపు:** ఇక బిగ్‌బాస్ తెలుగు 7 సీజన్‌లో మరో ఉల్టా వుల్టా విషయం ఏమిటంటే.. ఈ సీజన్‌ను 10 వారాలుగా నిర్ణయించారు. అయితే ఈ సీజన్ను మరో రెండు, మూడు వారాలు పెంచే ఆలోచనలో కూడా బిగ్‌బాస్ టీమ్ ఉన్నట్టు సమాచారం. ఇదే జరిగితే.. తెలుగు బిగ్బాస్ చరిత్రలో సరికొత్త నిర్ణయంగా పేర్కొంటున్నారు. అసలు కారణం లేకుండా నువ్వు నన్ను నామినేట్ చేశావు అంటూ శివాజీని శోభా విమర్శించింది. దాంతో సీరియస్ అయిన శివాజీ కారణం లేకపోవడం ఏంటి? నువ్వు కలిసికట్టుగా ఆడుతున్నావు అంటూ విమర్శించాడు. కానీ ఆ వ్యాఖ్యలను శోభా శెట్టి ఒప్పుకోలేదు. వీళ్ల గొడవ అంతటితో ఆగలేదు. నేను వాదించడం మొదలుపెడితే తట్టుకోలేవు. వదిలేయ్ అంటూ శివాజీ శోభాని అనగా శోభా నాకు కూడా మాటలు వచ్చు అని కౌంటర్ వేసింది. దానికి శివాజి అన్ని అంటే తట్టుకోలేవు , నువ్వు అక్కడ ఉన్నట్టు ఇక్కడ ఉండకు అని మాటల యుద్ధాన్ని కంటిన్యూ చేస్తూనే ఉన్నాడు. ఇక శోభ సైతం శివాజీకి బయట ఉన్నట్టు ఇక్కడ ఉండొద్దు మీరు. బయట అది చేశాను, ఇది చేశాను అని చెప్పుకోవద్దు అంటూ రివర్స్ కౌంటర్లు వేస్తూనే ఉంది. ఇలా మంగళవారం ఎపిసోడ్ మొత్తం రచ రచ్చగా సాగింది. ఈ వారం శివాజీ, ప్రశాంత్, రతిక, తేజ, అమర్దీప్, షకీలా, గౌతమ్, శోభా, ప్రిన్స్, నామినేట్ అయ్యా రు. ఇక పవర్ అస్త్ర గెలుచుకున్న సందీప్ ఇంటి సభ్యుడు అయిపోయాడు. ఇంటిలోని మిగితా కంటెం స్టెంట్స్ అది గెలుచుకోవడానికి ఓ గేమ్ ఆడాల్సి ఉంటుందని బిగ్ బాస్ చెప్పాడు.



సూర్య చిత్ర
శుక్రవారం 3 నవంబర్ 2023

# ఈ వారం థియేటర్, ఓటీటీల్లో విడుదల కానున్న చిత్రాలు, వెబ్ సిరీస్‌లు

## వీకెండ్ ఓటీటీ ఫుల్ బిజీ




ప్రతి శుక్రవారం థియేటర్లలో సినిమాలు ఎంత రెగ్యులర్ గా వస్తున్నాయో అంతే రెగ్యులర్ గాఓటీటీ సినిమాలు, సిరీస్ లు కూడా పోటీ పడుతున్నాయి. ప్రేక్షకులను ఇవన్నీ కూడా మాములు బిజీ చేయడం లేదని చెప్పాలి. ఈ మధ్య కాలంలో థియేటర్ రిలీజ్ అయిన సినిమాలు రెండు మూడు వారాల్లోనే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నాయి.






థియేటర్ స్క్రీనింగ్ కంటే కూడా ఓటీటీ లో స్ట్రీమింగ్ పైనే ఆసక్తి చూపిస్తున్నారు. థియేటర్ రిలీజ్ అయ్యి యావరేజ్ టాక్ దక్కించుకున్న సినిమాలను ఓటీటీ స్ట్రీమింగ్ చేద్దామని ప్రేక్షకులు భావిస్తూ ఉన్నారు. అందుకే ఈ మధ్య కాలంలో చాలా సినిమాలు థియేటర్లలో సందడి చేయకున్నా కూడా ఓటీటీ లో భారీ వ్యూస్ ను సొంతం చేసుకుంటున్నాయి. ప్రతి వారం మాదిరిగానే ఈ వారం లో కూడా పలు సినిమాలు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ వీకెండ్ లో తెలుగు ప్రేక్షకుల కోసం ఓటీటీ ద్వారా రామ్ హీరో గా నటించిన స్కంద సినిమా రాబోతుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే థియేట్రికల్ రిలీజ్ లో ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు చేయలేదు. అయితే సినిమా కచ్చితంగా ఓటీటీ లో భారీ వ్యూస్‌ను దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వారంలోనే షారుఖ్ ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో రూపొందిన జవాన్ సినిమా స్ట్రీమింగ్ అవ్వబోతుంది. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన జవాన్ సినిమాను తెలుగు తో పాటు అన్ని సౌత్ ఇండియన్ భాషల్లో స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే వారం లో మంత్ ఆఫ్ మధు సినిమాను కూడా ఓటీటీ లో ప్రేక్షకులు చూడబోతున్నారు. ఇక ఈ మధ్య కాలంలో జాతిరత్నాలు రేంజ్ సినిమా అంటూ పేరు దక్కించుకున్న 'మ్యాడ్' సినిమాను కూడా ఇదే వారంలో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.

### నవంబర్ బాక్సాఫీస్ ఫైట్

నవంబర్ నెలలో రొటీన్‌కు భిన్నంగా కాస్త డిఫరెంట్ సినిమాలు ఎక్కువగా రాబోతున్నాయి. కానీ బజ్ మాత్రం అంతగా కనిపించడం లేదు. అందులో కొన్ని బిగ్ బడ్జెట్ డబ్బింగ్ సిని మాలు కూడా వాటి అదృ్టాఎష్టాన్ని తెలుగు బాక్స్ ఆఫీస్ వద్ద పరీక్షించుకోబోతున్నాయి. నవంబర్ ఫస్ట్ వీక్ 3వ తేదీన రానున్న సినిమాల్లో కాస్త ఎక్కువగా తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహించిన కీడా కోలా మాత్రమే చెప్పుకోదగినది. ఈ సినిమాకు సంబంధిం చిన ట్రైలర్ బాగానే ఆకట్టుకుంది. డార్క్ కామెడీతో ఈసారి సక్సెస్ అందుకోవాలి అని తరుణ్ భాస్కర్ గట్టిగానే ఈ సినిమాపై ఆశలు పెట్టుకున్నాడు. అలాగే ఓటీటీ లో సక్సెస్ అయిన పొలిమేర సినిమాకు సీక్వెల్ గా ఈసారి పొలిమేర 2 థియేటర్లలో విడు దల చేస్తున్నారు. ఈ సినిమా ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి. అలాగే నరకాసుర, విధి అనే సినిమాలు కూడా మూడవ తేదీన రాబోతున్నాయి. ఇక 4వ తేదీన కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ నటించిన ఘోస్ట్ సినిమా తెలుగులో విడుదలవుతోంది. వీటికి అంతగా బజ్ లేదు. నవంబర్ రెండవ వారం మెగా ఉప్పెన హీరో వైష్ణవ తేజ్ ఆదికేశవ తన అదృ్టాఎష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. శ్రీ లీల తప్పితే సినిమాను ఎందుకు చూడాలి అనే ప్రశ్నలకు సమాధానం లేదు, ప్రమోషన్స్ సౌండ్ కూడా లేదు. ఇక దీనికి పోటీగా అదే రోజు రాఘవ లారెన్స్ ఎస్ జె సూర్యల తమిళ్ మూవీ జిగర్తండా డబుల్ ఎక్స్ తెలుగులో విడుదల కాబోతోంది. ఇక వీటితోపాటు ఎర్రచీర ఒక చిన్న మూవీ కూడా అదే రోజు విడుదలవుతోంది. తర్వాత నవంబర్లో దీపావళికి కార్తీ జపాన్ సినిమా కూడా రాబోతుంది. దీని డేట్ ఇంకా ఫిక్స్ కాలేదు. కానీ ఆ టైమ్ లో వచ్చి క్లిక్ అయితే బయ్యర్లకు లక్కే ఇక సల్మాన్ ఖాన్ టైగర్ 3 సినిమా కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లో నవంబర్ 12న గట్టిగానే విడుదలవుతోంది. నవంబర్ మూడో వారంలో మంగళవారం, స్పార్క్, సప్త సాగరాలు దాటి సైడ్ రానున్నాయి. వీటిలో పాయల్ రాజ్ పూత్ మంగళవారం కాస్త ఎక్కువగానే హైప్ క్రియేట్ చేస్తోంది. అలాగే స్పార్క్ నటీనటులు కొత్తవారే అయిన్నప్పటికి ప్రమోషన్స్ తో బాగానే హడావిడి చేస్తున్నారు. కంటెంట్ డిఫరెంట్ గా ఉండనుంది అని చిత్ర యూనిట్ బలంగా చెబుతోంది. ఇక సప్తసాగరాలు దాటి తెలుగులో మొదటి భాగం పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ ఇప్పుడు రెండవ భాగాన్ని కూడా డబ్ చేసి విడుదల చేస్తున్నారు. నవంబర్ 24వ తేదీన ఎలాంటి పోటీ లేకుండా కళ్యాణ్ రామ్ డెవిల్ సినిమాతో బాక్స్ ఆఫీస్ వద్ద తన అదృ్టాఎష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. ఈ సినిమాకు దర్శకుడు స్థానంలో నిర్మాత తన పేరు వేసుకున్నాడు అనే కాంట్రవర్సీ తప్ప కంటెంట్ తో మాత్రమే ఇప్పటివరకు హైప్ క్రియేట్ చేయలేదు. మరి రిలీజ్ టైమ్ లో సినిమాకు ఎలాంటి ప్రమోషన్ చేస్తారో చూడాలి. మొత్తంగా నవంబర్ లో క్రేజీ సినిమాలు సందడి చేయబోతున్నాయి. మరి వీటిలో ఏది బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్‌గా నిలుస్తుందో చూడాలి.






సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 3 నవంబర్ 2023

# పాత హీరోయిన్లు పూర్తిగా పాతబడిపోయినట్లేనా!




తెలుగు అమ్మాయిలకు తెలుగులో అవకాశాలు రావడం సంతోషంకరమైన విషయం. 'బేబి' సినిమాతో వైష్ణవి చైతన్య బాగానే ఫేమస్ అయింది. తొలి సినిమా అమ్మడికి మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఆ విజయం కొత్త అవకాశాలకు మంచి మార్గాన్ని వేసింది. వైష్ణవి ఇలా దూసుకురావడంతో ఇండస్ట్రీకి రావాలనుకునే కొత్త అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచింది. ఈ నేపథ్యంలో తాజాగా దేత్తడి అలేఖ్య హారిక కూడా సాయిరాజేష్ తదుపరి ప్రాజెక్ట్ లో అవకాశం అందుకున్న సంగతి తెలిసిందే. చేసిన పూజా యూట్యూ బర్‌గా కెరీర్ ప్రారంభించిన హారిక సోషల్ మీడియాలో తనకంటూ ఓ ప్రత్యేకతని క్రియేట్ చేసు కుంది. అటుపై బిగ్ బాస్ లో ప్రవేశించడం అమ్మడి కెరీర్ దోహద పడింది. ఆ అంశాలే అమ్మడని టాలీవుడ్ కి హీరోయిన్ గా ప్రమోట్ చేసాయి. సినిమా విజయంసాధిస్తే హారికి మంచి భవిష్యత్ ఉంటుందని ఫిలిం సర్కిల్స్ లో అప్పుడే గుసగుస వినిపిస్తుంది. ఇలా తెలుగు అమ్మాయిలకు హీరోయిన్లగా ఛాన్సులు రావడం అన్నది 2023లోనే హైలైట్ అవుతుంది. అంతకు ముందు కొంత మంది తెలుగు అమ్మాయిలు నటించారు. కానీ ఇంతగా వైరల్ కాలేదు. మరి ఇప్పటికే లాంచ్ అయిన హీరోయిన్ల పరిస్థితి ఏంటి? ఈషారెబ్బా.. డింపుల్ హయతి..ప్రియాంక జవాల్కర్.. చాందిని చౌదరి లాంటి భామలకి తెలుగులో అవకాశాలు వస్తున్నాయా? అంటే ఏదో వస్తున్నాయంటే? వస్తున్నాయి అనుకోవాలి. తప్ప వాళ్ల పేర్లు పెద్దగా వినిపించడంలేదు. డింపుల్ లాంటి భామకి మంచి అవకాశాలు వచ్చినా...ఫెయిల్యూర్స్ ఇబ్బంది పెబుతున్నాయి. ఈషారెబ్బా కి హీరోయిన్‌గా చేయాలని ఆసక్తి ఉన్నా..అవకాశాలు రావడంలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో ఏదో పాత్రకి పరిమితమవ్వడం తప్ప తాను అనుకున్నది రీచ్ అవ్వడం లేదు. ఇక మిగతా భామల పేర్లు అయితే ఎక్కడా వినిపిచలేదు కూడా. దీంతో వీళ్లంతా ఓల్డ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోతున్నట్లు కనిపిస్తుంది. పరిశ్రమ కొత్త భామల కిచ్చి నంత ప్రాధా న్యత వీళ్లకి ఇస్తు న్నట్లు కనిపించ లేదు. అంజలి.. ఆనంది లాంటి వాళ్లు కోలీవుడ్ లో బిజీ అయ్యారు. వాళ్లు ఇక్కడ సినిమాలు చేయక పోయినా చెల్లిపోతుంది. కానీ కాస్తా కూస్తో ఫేమస్ అయిన భామలకి అవకాశాలు రాకపోవడం ఆశ్చర్యకరం.











# హాఫ్ సెంచరీ వయసులో ఇంత హాట్‌గా

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

బాలీవుడ్ హీరోయిన్ కాజోల్... తెలుగువారికి కూడా సుపరిచితమే. ఆమె నటించిన సినిమాలు తెలుగులో రిలీజ్ కాకపోయినా.. అంతలా ఆమె ఫేమస్ అయింది. ఇక ఈ భామ 49ఏళ్ల వయసులోనూ అందాలు ఆరబోస్తూ.. నెటిజన్స్ కు షాక్ ఇస్తుంది. 20ఏళ్ల కూతురు ఉన్న ఈ భామ.. కూతురికి పోటీగా అందాలు ఆరబోస్తూ.. ఏ మాత్రం తగ్గకుండా హాట్ ఫొటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది. ఇక ఈ క్రమంలో ఈ భామ షేర్ చేసిన కొన్ని ఫోటోస్ ఎలా ఉన్నాయో మీరే చూడండి.

హాఫ్ సెంచరీ వయసులో ఏంటిది మ్యామ్? ముంబైలో జరిగిన ప్లే అవార్డ్స ఈవెంట్లో కాజోల్ బ్లాక్ బాడీ హగ్గింగ్ డ్రెస్లో అదరగొట్టింది. అయితే ఆమె లుక్ని నెటిజన్లు తీవ్రంగా దుయ్యబట్టారు. తాజాగా సీనియర్ నటీమణి తన బోల్డ్ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కాజోల్ బబ్లీ పర్సనాలిటీ, అద్భుతమైన నటనా నైవుణ్యం మిలియన్ల మంది హృ ఎదయాలలో స్థిరమైన స్థానాన్ని పొందాయి. అంతేకాకుండా కాజోల్‌ని తెరపై విభిన్న పాత్రలలో ప్రేమి స్తారు. ఇటీవల వరుస ఈవెంట్లలో కాజోల్ బహిరంగంగా కనిపించడం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురి చేస్తుంది. ముంబైలో జరిగిన ప్లే అవార్డ్స ఈవెంట్లో కాజోల్ రివీలింగ్ డ్రెస్‌ని వీక్షించిన అభిమానులు ట్రోల్స్ తో విరుచుకుపడు తున్నారు. కాజోల్ శరీరాన్ని హగ్గింగ్ చేసే దుస్తులు ధరించింది. ఆ స్టైలిష్ నెక్లైన్ -ఫుల్ స్లీవ్స్ మతులు చెడగొడుతున్నాయి. వయసు అర్ధ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఉందని తెలిసి కూడా కాజోల్ ఇలా చెలరేగడం విస్మయపరుస్తోంది. దేశముదురు బ్యూటీ కాజోల్ ఇటీవల కొన్ని ఫోటోలను పోస్ట్ చేసి క్యాప్షన్లో ఇలా రాసింది. ప్రతిదానికి ఎప్పుడూ మొదటిసారి ఉంటుంది. గత రాత్ర నేను ఉత్తమ అరంగేట్రం అవార్డును గెలుచుకున్నప్పుడు కచ్చితంగా వాటిలో ఒకటి...నాకు నా ఛీర్లీడర్లు ఉన్నారనే వాస్తవాన్ని ప్రేమించండి. ఎప్పటిలాగే నాకు నేను మద్దతు ఇస్తున్నాను అని వ్యాఖ్యను జోడించింది. కాజోల్ తన ఫోటోలను షేర్ చేయగానే అభిమానులు అభినందనలు తెలిపారు. అభినందనలు బ్రహ్మాండం అని కొందరు రాశారు. బ్లాక్ డ్రెస్లో నా ఫేవరెట్ కాజోల్ వావ్ అని ఒక నెటిజన్ రాశారు.











కాజోల్ టూ మచ్ హాట్... భగవంతుడా ఇంత హాట్గా ఎలా పుట్టింది? అని మరొకరు వ్యాఖ్యానించారు. కాజోల్ రివీలింగ్ ఔట్ ఫిట్ లపై ఒక సెక్షన్ నెటిజనుల నుంచి తీవ్ర విమర్శలొస్తున్నాయి. తాజాగా బ్లాక్ బాడీకాన్ డ్రెస్ పై నెటిజనులు ట్రోల్ చేస్తున్నారు. ఈ దుస్తుల్లో ఆమె అస్సలు సౌకర్యంగా లేదు! అని ఒకరు వ్యాఖ్యానించగా, తనతో పాటే ఉన్న డెబ్యూ హీరో ఎంతో ఆకర్షిం చాడు. ఇంతకీ అతడు ఎవరు? అంటే... కాజోల్ మేనల్లుడు, అజయ్ దేవగన్ సోదరి కొడుకు అమన్ దేవగన్ ఈ వెన్యూ వద్ద ప్రత్యేక ఆకర్షణగా మారాడు. త్వరలో అతడు సినీహీరోగా ఆరంగేట్రం చేయనున్నాడు. ఈ వైరల్ ఫోటోలో అమన్ దేవగన్ అందంగా కనిపిస్తున్నాడు. అమన్ దేవగన్ ఈ లుక్ అభిమా నులకు బాగా నచ్చింది. ఇంట్రెస్టింగ్ టైటిల్ కెరీర్ మ్యాటర్ కి వస్తే... కాజోల్ చివరిసారిగా హాట్స్టార్ సిరీస్ ట్రయల్ ... విశాల్ జెత్వాతో సలామ్ వెంకీ చిత్రంలో కనిపిస్తుంది. ఈ ధారావాహిక ఒక గృహిణి జీవితంపై ఆధారపడి తెరకెక్కింది. 10 సంవత్సరాల తర్వాత తన భర్త ఖైదీగా మారుతాడు. అదే క్రమంలో తన కుటుంబాన్ని పోషించడానికి న్యాయ సంస్థలో పని చేయడానికి కాజోల్ తిరిగి వచ్చింది. కాజోల్ తదుపరి తీన్ పట్టి చిత్రంలో కృతి సనన్ తో పాటు నటించనుంది. ఈ చిత్రంతో కృతి సనన్ నిర్మాతగా కూడా అడుగుపెట్టనుంది.

కాజోల్ గురించి ప్రత్యేక అవసరం లేదు. ఆమె బాలనటిగానే సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. బెఖుడి అనే సినిమాలో నటించి... అందరి దృష్టిని చిన్నతనంలోనే ఆకర్షించింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు. ఇక ఆ తర్వాత బాజీగర్ చిత్రంలో కాజోల్ నటించింది. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్టుగా నిలిచింది. ఒక్కసారిగా ఈ భామ పేరు బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో సెన్సేషన్ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది.

ఇక చదువును మధ్యలోనే ఆపేసిన కాజోల్.. సినిమాల్లోకి వచ్చేసింది. ఇక వరుస ఆఫర్లు ఆమె వద్దకు క్యూ కట్టాయి. అందుకు తగ్గట్లుగానే ఆమె వరుస చిత్రాలు చేసి... స్టార్ హీరోయిన్ అయిపోయింది. ముఖ్యంగా ఆమె చేసిన సినిమాల్లో కరణ్ అర్జున్, దిల్ వాలే దుల్హానియా లే జాయేంగే, ప్యార్ కియాతో డర్నా క్యా, ప్యార్ తో హోవా హైతా, కుచ్ కుచ్ హోతా హై వంటి మూవీస్ కాజోల్ నటించి సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

కాజోల్ వరుసగా బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ తో సినిమాలు చేసి... వీరి జంటకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇక వీరు స్క్రీన్ పై కనిపిస్తే చాలు... అభిమానులు సంబరపడిపోతారు. అయితే... కెరియర్ ఫుల్ ఫామ్ ఉన్న క్రమంలో కాజోల్ గుండా రాజ్ అనే సినిమాలో నటించింది. ఇక ఈ సినిమాలో అజయ్ దేవగణ్ హీరో. ఇక ఆయనతో ప్రేమలో పడి.. ఆ తర్వాత పెళ్లి కూడా చేసుకుంది. ప్రస్తుతం ఆమెకు పిల్లలుకూడా ఉన్నారు.

49ఏళ్ల కాజోల్ దేవగణ్.. తన కూతురికి పోటీగా అందాల ఆరబోత చేస్తుంది. కుర్ర హీరోయిన్లతో సమానంగా అందాల ప్రదర్శన చేస్తూ కుర్రకారుకు ట్రీట్ ఇస్తుంది. ఇక పెళ్లై పిల్లలు ఉన్నా... ఐదు పదుల వయసులోనూ కాజోల్ అందాలు చూస్తే ఎవరికైనా మత్తెక్కాల్సిందే. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ... తన ఫిగర్ను చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. నిత్యం హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తూ.. నిద్ర లేకుండా చేస్తుంది. ఆమె షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి.

ఇక ఇటీవల ఈ భామ లస్ట్ స్టోరీస్ 2 సినిమాలో రెచ్చిపోయిన నటించింది. ఈ మధ్య కాలంలో సినిమాలు తగ్గించినా... సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్గా ఉంటోంది. ఇందులో భాగంగానే తనకు, తన కెరీర్కు సంబంధించిన ఎన్నో విషయాలను పంచుకుంటూ నెటిజన్స్ ను ఆకట్టుకుంటోంది. తాజాగా తన ఇన్స్టాగ్రామ్ వేదికగా... హాట్ ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఆమె ఎద అందాలు ఓ రేంజ్లో కనువిందు చేస్తున్నాయి. దీంతో ఇవి చూసిన నెటిజన్స్ ఆమె ఫోటోలను ట్రెండ్ చేస్తున్నారు.




# బాషారేంజ్‌లోనా...



బాహుబలి తర్వాత ప్రభాస్ చేసే ప్రతి సినిమా కూడా వందల కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న విషయం తెల్సిందే. ప్రతి సినిమా కూడా భారీ పాన్ ఇండియా మూవీగా విడుదల అవుతుంది. సాహో, రాధే శ్యామ్ మరియు ఆదిపురుష్ సినిమాలు ఏ రేంజ్‌లో విడుదల అయ్యాయో తెల్సిందే. అదే స్థాయిలో సలార్ మరియు ప్రాజెక్ట్ కే 'కల్కి' సినిమా కూడా విడుదల అవ్వబోతున్నాయి. ఇంత భారీ బడ్జెట్ మరియు యాక్షన్ సన్నివేశాల సినిమాల మధ్య మారుతి దర్శకత్వంలో ప్రభాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ప్రభాస్ తో మారుతి సినిమా ఏంటో అంటూ చాలా మంది మొదట పెదవి విరిచారు. ప్రభాస్ ఫ్యాన్స్ ఏకంగా మారుతి దర్శకత్వంలో సినిమా వద్దు అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేసిన విషయం కూడా తెల్సిందే. ఎవరు వద్దన్నా కాదన్నా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో సినిమా మొదలు అయ్యి సగం వరకు షూటింగ్ పూర్తి అయింది. దేశముదురు బ్యూటీ ఇప్పటి వరకు ఈ సినిమా గురించి ఎలాంటి విషయాలను దర్శకుడు కానీ మేకర్స్ కానీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. అసలు సినిమా అనౌన్స్మెంట్ కూడా ఇప్పటి వరకు చేయలేదు. అయినా కూడా సినిమా గురించి వారం వారం ఏదో ఒక పుకారు వచ్చి అంచనాలు భారీగా పెంచుతూ ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలో ఉండే ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభాస్ లుక్ ఫ్లాష్ బ్యాక్‌లో వైల్డ్‌గా ఉండబోతుందని.. అంతే కాకుండా సినిమా మొత్తం కూడా కామెడీ జోనర్‌లో సాగగా ఆ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ మాత్రమే వైల్డ్ యాక్షన్ సన్నివేశాలతో ఉంటుందని తెలుస్తోంది. ఆ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో కనిపించే ప్రభాస్‌ను చూసి ఫ్యాన్స్ షాక్ అవుతారని కూడా అంటున్నారు. మొత్తానికి సినిమాను ఎప్పుడు పూర్తి చేసి మారుతి విడుదల చేస్తాడో కానీ ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఫస్ట్ నాట్ ఓకే సెకండ్ ఓకే




వరాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నాడు. ఫలితాల తో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. మొన్న దసరా సందర్భంగా టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రవితేజ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా థియేటర్ లో ఉండగానే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రవితేజ కొత్త సినిమాను ప్రకటించారు. రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఇప్పటి వరకు డాన్ శ్రీను, బలుపు మరియు క్రాక్ సినిమాలు వచ్చాయి. మూడు సినిమాలకు మూడు కూడా భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. వీరి కాంబోలో హ్యాట్రిక్ నమోదు అవ్వడం తో ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ వారు డబుల్ హ్యాట్రిక్ మూవీకి ముందుకు వచ్చారు. ఆ నటి తట్టుకోగలదా? మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా గురించి అధికారికంగా ప్రకటన వచ్చింది. చాలా విభిన్నంగా ఫోటోలను విడుదల చేసి మరీ సినిమా ను అనౌన్స్ చేయడం జరిగింది. ఈ సినిమాలో తమిళ దర్శకుడు కమ్ నటుడు సెల్వ రాఘవన్ నటించబోతున్నాడు. ఇక ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారు అంటూ మొదటి నుంచి వార్తలు వస్తున్నాయి. పలు పేర్లు కూడా వినిపించాయి. తాజాగా మరో కొత్త పేరు విశ్వసనీయ వర్గాల ద్వారా వినిపిస్తుంది. రాశి ఖన్నా ను మైత్రి మూవీ మేకర్స్ వారు సంప్రదించడం తో పాటు అడ్వాన్స్ కూడా ఇచ్చారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. రవితేజ తో రాశి ఖన్నా గతంలో నటించిన విషయం తెల్సిందే. అయితే ఈ సినిమాలో మెయిన్ లీడ్ హీరోయిన్ కాకుండా సెకండ్ హీరోయిన్ గా రాశి ఖన్నా ను నటింపజేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమాను విడుదల చేసే ప్రయత్నాలు చేస్తున్నారు కనుక బాలీవుడ్ ముద్దుగుమ్మను మెయిన్ హీరోయిన్ గా నటింపజేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మొదట సెకండ్ హీరోయిన్ ను ఫిక్స్ చేసిన మేకర్స్ ఫస్ట్ హీరోయిన్ ని ఎప్పుడు కన్ఫర్మ్ చేస్తారో చూడాలి.

# జైలర్ కోసం చర్చలు జరుగుతున్నాయా...?




తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ సాలిడ్ కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకుని పుష్కర కాలం కు పైగా అయింది. ఇక రజినీకాంత్ పనైపోయిందని అంతా భావిస్తున్న తరుణం లో జైలర్ సినిమాతో రజినీకాంత్ కు నెల్సన్ దిలీప్ భారీ విజయాన్ని కట్టబెట్టాడు. దాదాపుగా 400 కోట్ల రూపాయల వసూళ్లు నమోదు చేసిన జైలర్ సినిమా తో రజినీకాంత్ పూర్వ వైభవంను సంతరించుకున్నాడు. రజినీకాంత్ మరో పదేళ్ల పాటు హీరోగా సినిమాలు చేసే విధంగా జైలర్ సినిమా బూస్ట్ ఇచ్చింది అనడంలో సందేహం లేదు. ఇక జైలర్ సినిమాను రూపొందించిన దర్శకుడు నెల్సన్ దిలీప్ కూడా భారీ క్రేజ్ ను దక్కించుకున్నాడు. ఆయన తో సినిమాలు చేసేందుకు ప్రముఖ హీరోలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. మంచి కథతో వస్తే సినిమా చేద్దామని చాలా మంది నెల్సన్ కి మెసేజ్ చేశారట. తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన హీరోలు కూడా నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నెల్సన్ దిలీప్ తన తదుపరి సినిమాను ధనుష్ తో చేసే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ధనుష్ కి నెల్సన్ ఒక కథను చెప్పాడు.. దానికి ధనుష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. జైలర్ సినిమా తరహాలో ఒక క్రైమ్ థ్రిల్లర్ మూవీని ధనుష్ తో నెల్సన్ దిలీప్ రూపొందించేందుకు సిద్ధం అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ధనుష్ ప్రస్తుతం చేస్తున్న కెప్టెన్ మిల్లర్ సినిమా పూర్తి అయిన తర్వాత నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో ధనుష్ మూవీ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నాడు. అందులో తెలుగు లో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కూడా ఒకటి ఉంది. వాటన్నింటి కన్నా ముందు నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో ఒక సినిమా ను ధనుష్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జెట్ స్పీడ్ తో జైలర్ సినిమాను పూర్తి చేసిన నెల్సన్ అదే ఫార్ములాతో ధనుష్ సినిమాని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి. నెల్సన్ దిలీప్ ఖాతాలో ఒక లేడీ ఓరియంటెడ్ మూవీ కూడా ఉంది. ఆ సినిమా ను నయనతార తో చేయాలని నెల్సన్ దిలీప్ ప్రయత్నాలు చేస్తున్నాడు. ధనుష్ సినిమా తో పాటు నయనతార సినిమాను దర్శకుడు నెల్సన్ దిలీప్ సమాంతరంగా చేసే అవకాశాలు ఉన్నాయి అనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు నెల్సన్ నుంచి మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 3 నవంబర్ 2023

# విదేశాల్లో చిత్రీకరణ

హృతిక్ రోషన్ హీరోగా 'క్రిష్ –4'కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. గత రెండేళ్లగా ప్రాజెక్ట్ పై వర్క్ జరుగుతుంది. ఇప్పటికే బాగా ఆలస్యమైన నేపథ్యంలో వీలైనంత త్వరగా చిత్రాన్ని పట్టాలెక్కించాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో 2024లో క్రిష్–4 లాంచ్ అవుతుందని యూనిట్ సైతం అధికారికంగా ప్రకటించింది. సినిమా మార్కెట్ భారీగా రెట్టింపు అయిన నేపథ్యంలో అందుకు తగ్గట్టే చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇంట్రెస్టింగ్గా టైటిల్ భారీ బడ్జెట్ తో చిత్రాన్ని క్రిష్ ప్రాంచైజీలోనే గొప్ప చిత్రంగా నిలిచిపోయేలా ప్లాన్ చేస్తున్నారు. మూడు భాగాల్ని మించి నాల్గవ భాగం ప్రపంచ స్థాయిలో సత్తా చాటాలే సరికొత్త కథ ..కథనాలు..సాంకేతికం అంశాలతో చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా ప్రాజెక్ట్కి సంబంధించి కొన్ని ఇంట్రెస్టింగ్ విష యాలు తెలిసాయి. సినిమాలో యధావిధిగా ప్రియాంక చోప్రానే హీరోయిన్ పాత్రకు






తీసుకోవా లని మేకర్స్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సలార్తో మరో మెట్టు పీసీ గ్లోబల్ స్టార్ అయిన తర్వాత హాలీవుడ్ లో స్థిరపడిన నేపథ్యంలో ఆమె అంగీకరిస్తుందా? లేదా? అన్న మీమాంస ఉండేది. అయితే ఆమెతో సంప్రదించిన నేపథ్యంలో సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో ఆమె ఇంకా ప్రాజెక్ట్ ఒకే చేయనప్పటికీ మేకర్స్ మాత్రం ఆమెతో రెగ్యులర్గా టచ్లో ఉండటం...చర్చలు జరపడం వంటివి చేస్తున్నారుట. ఇక ఈసినిమా షూటింగ్ అంతా విదేశాల్లో ప్లాన్ చేస్తున్నారుట. అంతర్జాయతీయంగా ప్రఖ్యాతి పొందిన లొకేషన్లలలో షూటింగ్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని కీలక సన్నివేశాలు..షూటింగ్ తొలి షెడ్యూల్ సింగపూర్ లో నిర్వహించాలనుకుంటు న్నారుట. అందుకు తగ్గ లొకేషన్లు కూడా ఇప్పటికే చూసారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ అప డేట్ ని బట్టి క్రిష్ –4ని ఏ రేంజ్లో ప్లాన్ చేస్తున్నారో తెలుస్తుంది. సూపర్ హీరోల చిత్రాల్లో ఓ బ్రాండ్ గా క్రిష్ –4ని తీసుకొచ్చే సీరియస్ ప్రయత్నాల్లో ఉన్నట్లు చెప్పొచ్చు.

---

# సంక్రాంతి బాక్సాఫీస్.. ఆ ఒక్క చిత్రానికే థియేటర్లు డౌట్

వచ్చే సంక్రాంతి 2024 బాక్సాఫీస్ పోరు రసవత్తరంగా సాగనుందన్న సంగతి తెలిసిందే. ఏకంగా అరడజను సినిమాలు బరిలోకి దిగుతున్నాయి. పైగా అందులో దాదాపు ఐదు చిత్రాలు స్టార్ హీరోలవే కావడం విశేషం. దీంతో ఈ చిత్రాలన్నింటికీ థియేటర్లను ఎలా సర్దుబాటు చేస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. మరీ ముఖ్యంగా వీటిలో ఓ చిత్రం థియేటర్ల సమస్యను ఎక్కువగా ఎదుర్కోనున్నట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు గుంటూరు కారం, రవితేజ ఈగల్, వెంకటేశ్ సైంధవ్, నాగార్జున నా సామిరంగా, యంగ్ హీరో తేజ సజ్జా హనుమాన్ వచ్చే ముగ్గుల పండక్కు బెర్తను ఖరారు చేసుకోగా.. తాజాగా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ చిత్రం కూడా ఈ పతాకాల పండక్కే విడుదల తేదీని కన్ఫామ్ చేసుకున్నట్లు







మరోసారి క్లారిటీ ఇచ్చింది. అయితే ఈ చిత్రాల్లో మహేశ్ గుంటూరు కారం అన్నింటికన్నా పెద్ద సినిమా. అలానే బాగా బజ్ ఉన్న చిత్రం కూడా. ఆ తర్వాత సైంధవ్, ఫ్యామిలీ స్టార్ చిత్రాలు కూడా మంచి అడ్వాంటేజ్, హైప్ ఉన్న చిత్రాలే. వీటికి సురేశ్ బాబు, దిల్ రాజు నిర్మాతలు కావడం వల్ల.. థియేటర్ల సమస్య పెద్దగా




ఉండదు. ఇక రవితేజ ఈగల్ మొదట్లో సంక్రాంతికి రానున్నట్లు స్పష్టత ఇచ్చినప్పటికీ.. మరోసారి ఏమీ క్లారటీ ఇవ్వలేదు. దీనిపై కాస్త డౌట్గా ఉంది. ఒకవేళ ఇది పండగ బరిలో దిగినట్టైతే.. ఇక కొత్త చిత్రాలేమీ సంక్రాంతి బెర్తు ఖరారు చేసుకోవడానికి అవకాశం ఉండదు. నాగార్జున నా సామి రంగ చిత్రం.. పండక్కి రావాలా వద్దా అనేది దాని షూటింగ్పై ఆధారపడి ఉంటుంది. అయినా నాగ్కు ఈ పండగ సెంటిమెంట్ కాబట్టి.. దాదావుగా అప్పుడే వచ్చి పైసా వసూల్ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఫైనల్గా మిగిలింది 'హనుమాన్' చిత్రం. మరి స్టార్ హీరోల విపరీతమైన పోటీ మధ్య ఈ సినిమా థియేటర్లను పొందే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. స్క్రీన్లను దక్కించుకోవడమంటే పెద్ద సవాల్ అనే చెప్పాలి. చూడాలి మరి ఈ సినిమా రిలీజ్ డేట్ను ఏమైనా మార్చుకుంటుందా లేదా అనేది..

# మల్లికా నవమాలికా...!

బోల్డ్ పాత్రలతో ఒక ఊపు ఊపిన మల్లికా షెరావత్ ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ లో వెబ్ సిరీస్ లలోను నటిస్తోంది. అలాగే సోషల్ మీడియాల్లోను నిరంతరం తన అభిమానులతో ముచ్చటిస్తోంది ఈ బ్యూటీ. ఆసక్తికరంగా మల్లిక నిజ జీవిత కథలో ఎవరికీ తెలియని ఆశ్చర్యకరమైన సంఘటనలు అరుదైన క్షణాలు ఉన్నాయి. హాట్ గాళ్ మల్లికా షెరావత్ గురించి అంతగా బయటి ప్రపంచానికి తెలియని



వాస్తవాలు ఇవి. మల్లికా షెరావత్ అసలు పేరు రీమా లంబా అని మీకు తెలుసా? రీమా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించే ముందు తన పేరును మార్చుకోవాలని నిర్ణయించుకుంది. "మల్లిక అనే పేరు వినడానికి చాలా బాగుంది కాబట్టి పేరు మార్చుకున్నాను. అయితే షెరావత్ నా తల్లి పేరు. మా అమ్మ ఎల్లప్పుడూ నాకు మద్దతు ఇస్తుంది కాబట్టి నేను తన పేరును జోడించాను" అని మల్లిక తెలిపారు. సూపర్ హీరో లుక్

చదువు మల్లికాకు ఉన్న విజ్ఞాన దాహం అంతా ఇంతా కాదు. బాలీవుడ్ లో నటిగా ప్రయాణం ప్రారంభానికి చాలా కాలం ముందు ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని ప్రతిష్టాత్మక కళాశాల మిరాండా హౌస్ నుండి ఫిలాసఫీ పట్టా పొందింది. ఎయిర్ హోస్టెస్ డేస్ మల్లికా షెరావత్ గతంలో ఎయిర్ హోస్టెస్గా కెరీర్ను కొనసాగించింది. బాలీవుడ్ లో వెండితెరను అలంకరించే ముందు గగనయానంలో ఉద్యోగం చేసింది. ఎయిర్ హోస్టెస్ కి కావాల్సిన అన్ని హంగులు అందం చందం మల్లిక సొంతం. కాస్టింగ్ కౌచ్ కష్టాలు మల్లిక 'రాజీ' కుదరక పోవడంతో పలు సినిమాల నుంచి తప్పుకున్నట్లు టాక్. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "చాలా మంది నాపై ఎన్నో రకాల ఆరోపణలు చేశారు.. నాపై చాలా రకాల అంచనాలు వేశారు.. మీరు స్క్రీన్పై పొట్టి స్కర్టులు వేసుకుని ముద్దులు పెడితే.. మీరు దిగజారిపోయిన అమ్మాయి.. మగవాళ్లు మిమ్మల్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటారు. ఇది నాకు కూడా జరిగింది. నేను హీరోతో పడుకోవడానికి నిరాకరించినందున నన్ను సినిమా నుండి తొలగించారు. ఇది మన దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న ఏకైక సమస్య.. కానీ నేను రాజీపడలేను.. అని తెలిపారు. కరణ్ సింగ్ గిల్తో మల్లికా వివాహం స్వల్పకాలికం. కేవలం ఒక సంవత్సరం మాత్రమే కొనసాగింది. వీరు బ్రూనో మార్స్ వీడియోలో నటించారు. అలాగే మల్లిక బాలీవుడ్ సంచలనం గ్లోబల్ స్టార్ బ్రూనో మార్స్తో కలిసి పేరడీ వీడియోలో కనిపించిందనేది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ వీడియో సాల్ట్ 'ఎన్' పెపా హిట్ 'వాట్టా మ్యాన్' లో ఉంది. లాస్ ఏంజిల్స్ గౌరవ పౌరసత్వం మల్లికా షెరావత్ దాతృత్వ ప్రయత్నాలకు లాస్ ఏంజిల్స్ గౌరవ పౌరసత్వం లభించింది. ఆమె స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపు పొందింది. గ్లోబల్ స్టార్డమ్ మల్లిక భారతదేశం దాటి సాహసం చేసింది. ది మిత్ చిత్రంలో లెజెండరీ జాకీ చాన్తో స్క్రీన్ను షేర్ చేసుకుంది. ఆ తర్వాత హిస్ స్ అనే హాలీవుడ్ చిత్రంలోను మల్లిక నటించింది. చాలా కాలం పాటు విదేశీ బోయ్ ఫ్రెండ్ తో యూరప్ లో నివశించిన మల్లిక అటుపై తిరిగి ముంబైకి వచ్చి నటిగా కొత్త ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పుడు నటిగా పూర్తి బిజీగా ఉన్నారు.

# టవల్ ఫైట్‌లో అంత కష్టం దాగుందా..?



ఒక అందమైన అమ్మాయి.. నాజూకు దేహంతో మైమరిపించే సొగసరి.. యాక్షన్ బ్లాక్ లో దుమ్ము దులిపేస్తుంటే అది వీక్షించేందుకు ఎంతో అందంగా ఉంటుంది. శత్రువుల అంతు చూసే స్పై ఆపరేషన్ లో ఆ అందగత్తె స్టంట్స్ హొయలు రెండిటిని కలగలిపి ఆడియెన్ ఆస్వాధిస్తారు. అందుకే హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ ఎప్పుడూ ఈ ఫార్ములాను అనుసరిస్తూనే ఉన్నారు. ఇటీవల పఠాన్- జవాన్ లాంటి చిత్రాల్లోను ఇదే ఫార్ములాను అనుసరించగా వర్కవుటైంది. పఠాన్ లో దీపిక పదుకొనే, జవాన్ లో నయనతార నటన స్టంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. అయితే ఇప్పుడు టైగర్ 3లో కత్రిన అంతకుమించి యాక్షన్ తో అదరగొట్టబోతోంది. ధూమ్ 3లో కత్రిన అద్భుతమైన స్టంట్స్ కి ఫిదా కాని వారు లేరు. టైగర్ జిందా హైలో ఒక స్పై పాత్రలో భారీ స్టంట్స్, గన్ ఫైట్స్ తో మతులు చెడగొట్టింది. అదే సమయంలో సల్మాన్ భాయ్ తో రొమాన్స్ ని అదరగొట్టింది. ఇప్పుడు అంతకుమించి టైగర్ 3లో యాక్షన్ బ్లాక్ లతో అలరించబోతోంది. అయితే ఈసారి యాక్షన్ తో పాటు రొమాంటిక్ టింజ్ కోసం కత్రినపై చేసిన ప్రయోగం యువతరంలో వాడి వేడి చర్చకు తెర తీసింది. ఇంతకుముందు ట్రైలర్ లో కత్రిన మరో అందమైన అమ్మాయితో టవల్ ఫైట్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇలాంటి ఫైట్ ఇదే తొలిసారి కాదు కానీ, ఫ్రేమ్ లో మురిపిస్తున్న హాట్ గాళ్స్ వల్ల ఈ టవల్ ఫైట్ కి ప్రత్యేక ఆకర్షణ ఉందని అంగీకరించాలి. హాలీవుడ్ నటి మిచెల్ లీతో కత్రిన స్టంట్ సీక్వెన్స్ చాలా ప్రత్యేకతను కలిగి ఉంది. బ్లాక్ విడోలో స్కార్లెట్ జోహన్సన్, పైరేట్స్ ఆఫ్ ది కరీబియన్లో జానీ డెప్, బుల్లెట్ ట్రైన్లో బ్రాడ్ పిట్, వెనమ్లో టామ్ హార్డీతో కలిసి అందాల నటి మిచెల్ నటించారు. తదుపరి 'టైగర్ 3'లో కత్రినా కైఫ్తో కలిసి నటించడంపై మిచెల్ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడింది. టైగర్ 3 ట్రైలర్ లో టవల్ ఫైట్ సన్నివేశానికి ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ సీక్వెన్స్ను చిత్రీకరించడానికి ముందు తాను – కత్రిన రెండు వారాల పాటు రిహార్సల్ చేశామని మిచెల్ తెలిపారు. టర్కిష్ హమామ్లోని టవల్ పోరాట సన్నివేశం గురించి మిచెల్ మరింత వివరంగా తెలిపారు. సదరు హాలీవుడ్ నటీమణి మాట్లాడుతూ, "నేను ఆశ్చర్యపోనవసరం లేదు. మేము షూటింగ్ చేస్తున్నప్పుడు ఇది మతి చెడగొట్టే ఇతిహాసం అని నేను అనుకున్నాను. రెండు వారాల పాటు ఫైట్ కోసం ప్రాక్టీస్ చేసాం. ఆపై చిత్రీకరణలో పాల్గొన్నాము. ఈ ఫైట్ చేయడం చాలా సరదాగా ఉంది. టైగర్ 3 అంతర్జాతీయంగా విడుదలవుతుండడంతో ఉత్సాహంగా ఉంది" అని తెలిపారు. దర్శకుడి డౌట్స్! యాక్షన్ సీక్వెన్స్లను పర్ఫెక్ట్ గా చేయడంలో కత్రినా అంకితభావాన్ని మిచెల్ మెచ్చుకున్నారు. కత్రినా వీలైనంత అందంగా ప్రొఫెషనల్గా ఉండేది. తన కదలికల్లో కచ్చితత్వం కోసం చాలా కష్టపడి పనిచేసింది. ఆమెకు కొరియోగ్రఫీలో అనుభవం ఉందని స్పష్టమైంది. కాబట్టి తనతో పని చేయడం చాలా సులభం. మేము అందరికీ చెమటలు పట్టించాము"అని మిచెల్ చెప్పారు. టవల్ ఫైట్ చిత్రీకరణ సమయంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మిచెల్ మాట్లాడుతూ, "ప్రధాన సవాళ్లలో ఒకటి ఖచ్చితంగా వార్డ్రోబ్! మా తువ్వాళ్లు సరైన స్థలంలో ఉండాల్సిన అవసరం ఉంది. కానీ చాలా వేగంగా కదలాలి.

# శ్రీదేవి కూతురి కంటే బోనీ కూతురు బ్యూటీఫుల్

అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెలు జాన్వీ కపూర్- ఖుషీ కపూర్ పరిచయం అవసరం లేదు. ఈ ఇద్దరు భామలు ఇంకా కథానాయికలు కాని రోజుల్లోనే గొప్ప ఫాలోయింగ్‌ని సంపాదించారు. జాన్వీ నటిగా కెరీర్ ప్రారంభించి చాలా ఎత్తులకు ఎదిగింది. ఇప్పుడు ది ఆర్చీస్‌తో ఖుషీ కపూర్ కూడా నటిగా రంగ ప్రవేశం చేస్తోంది. అయితే ఈ ఇద్దరి కెరీర్‌ని ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతూ పాపా బోనీ కపూర్ తెలివైన ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నారు. కోట్లాది రూపాయల్ని కూతుళ్లే సంపాదిస్తుంటే బోనీ చిద్విలాసం చూడతరమా? అదంతా సరే కానీ బోనీతో శ్రీదేవి వారసురాళ్లు జాన్వీ-ఖుషీ అందంగా ఉన్నారా? లేదూ బోనీకపూర్ కి అతడి మాజీ భార్యకు జన్మించిన అన్షులా కపూర్ అందంగా ఉందా? అంటూ ఇప్పుడు ఆన్ లైన్ లో ఊహించని ఒక డిబేట్ నడుస్తోంది. అయితే దానికి కారణం తాజాగా రివీలైన అన్షులా కపూర్ స్టన్నింగ్ వీడియో. ఈ వీడియోలో ఫోటోల్లోను అన్షులా ఎంతో అందంగా కనిపిస్తోంది. నిజానికి జాన్వీ-ఖుషీ నిరంతరం జిమ్ముల్లో కసరత్తులు చేస్తూ అల్ట్రా స్లిమ్ లుక్‌తో కనిపిస్తారు. కానీ దానికి విరుద్ధంగా అన్షులా ఎంతో బొద్దుగా కనిపి స్తోంది. కానీ తన ముఖంలో



ఏదో ప్రత్యేకత కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని నెటిజనులు విశ్లేషిస్తున్నారు. నిజానికి జాన్వీ, ఖుషీ స్టన్నింగ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతున్నా ఆ ఇద్దరిలో ఏదో మిస్సయిందని అనుమానం ఎప్పటికీ అలా ఉండి పోయింది. శ్రీదేవిని చూసిన కళ్లతో ఆ ఇద్దరినీ అభిమానులు చూడలేకపోయారు. కానీ ఇప్పుడు శ్రీదేవి కూతుళ్లు అం దంగా ఉన్నారా? లేదూ బోనీ మాజీ భార్య కూతురు అందంగా ఉందా? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలింది. అన్షులా తన సోదరీమణుల తరహాలో నిరంతరం హంగామా క్రియేట్ చేయదు. ఫోటోగ్రాఫర్ల లెన్స్ లో పడి లైమ్ లైట్ లో ఉండదు. కానీ ఇటీవల తన రూపాన్ని మార్చుకుని అనూహ్యమైన లుక్ తో కనిపిస్తోంది. అన్షులా బొద్దుతనం తగ్గించుకుని చాలా వరకూ స్లిమ్ అయింది. మునుముందు ఈ బ్యూటీ తన హార్డ్ వర్క్ తో అల్ట్రా స్లిమ్‌గా కనిపించినా ఆశ్చర్య పోనవస రం లేదని విశ్లేషిస్తు న్నారు. కొందరైతే ఈ అనూహ్య మార్పు చూశాక .. తను కూడా హీరోయిన్ అవుతుందని ఊహిస్తు న్నారు. అయితే ఈ ఊహాగానాల్ని నిజం చేస్తూ బోనీ షాక్ ఇచ్చినా ఇవ్వొచ్చనేది కొందరి భావన. దీనికి కాలమే సమాధానం ఇవ్వాల్సి ఉంది. సూపర్ హీరో లుక్ అన్షులా వెనక అంత కథ ఉంది: బాలీవుడ్లోని అతి పెద్ద కుటుంబం నుండి .. కజిన్స్ సూపర్స్టార్లుగా ఉన్న చోట.. బోనీ కుమార్తె, అర్జున్ కపూర్ సోదరి అన్షులా తన సొంత గుర్తింపు కోసం పాకులాడుతుం డడం ఆసక్తికరం. ఈ భామ వేదికలపై ఫిల్టర్ చేయని అభిప్రాయాల తో ఆకర్షిస్తుంది కూడా. అన్షులా మొహమాటం అన్నదే లేకుండా తన ఆలోచనలు భావాలను ప్రపంచంతో షేర్ చేసుకుంది.















పిండము

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED







సాక్షి మాలిక్